## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతిధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినది. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులను కుదిపివేస్తాయి. సంపూర్ణవిశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించేకళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే వ్రాస్తూవచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభము వద్దు, నష్టము వద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.

*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (0133)2460866, 2461955, 2460309*
*Phones: (0133) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

మహాపూర్ణాహుతి పుస్తకమాల – 16

# సంజీవనీ విద్య యొక్క విస్తారమైన రూపము



పండిత శ్రీరామశర్మ ఆచార్య

శరీరాన్ని దైవ మందిరముగా భావించి
ఆత్మ-సంయమనం మరియు నియమపాలన
ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకుంటాము

In side cover page

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 16

# సంజీవనీ విద్య యొక్క విస్తారమైన రూపము

హిందీ మూలరచన :
వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట
**పండిత శ్రీరామశర్మఆచార్య**
అనువాదము :
**ముక్కామల రత్నాకర్**
హైదరాబాద్

ముద్రణ
**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,
హైదరాబాద్-500018.
ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక

1. యుగ సాహిత్యం సృజించాలి - వేరే మార్గం లేదు 1

2. ఒక లక్ష అధ్యాపకుల ద్వారా విద్యావిస్తారము యొక్క శుభారంభము 6

3. సంజీవని విద్యను వ్యాపింప చేయండి 11

4. మహా విద్య అవతరణ, అభ్యుదయము 15

5. వెలుగుతున్న దీపాలే ఆరిపోయిన దీపాలను వెలిగిస్తాయి 20

6. మూర్ఛితులైన వారి పునర్జాగరణ అనివార్యము 25

7. లోక మానసము - పరిష్కారినికి ప్రశిక్షణ 30

8. 5 రోజుల సాధన యొక్క స్థూల మరియు సూక్ష్మ స్వరూపము 35

9. తపస్సు యొక్క స్వరూపము ఏమిటి? 37

యుగశక్తి గాయత్రి

వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక

సం॥ చందా : రూ. 90/- లు   3 సం॥లకు : రూ 250/-లు

10సం॥లకు : రూ. 750/-లు   ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

గాయత్రిమాత మందిరము మరియు ధ్యానకేంద్రము

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



# సంజీవనీ విద్య యొక్క విస్తారమైన రూపము

## 1. యుగ సాహిత్యం సృజించాలి - వేరే మార్గం లేదు

ఆవశ్యకమైన, అనావశ్యకమైన విషయములు నెత్తిమీద పెట్టుకుని, జీవనోపాధి కొరకు, ఉద్యోగము చేసేందుకు ఈనాటి స్కూలు చదువులు నడుస్తున్నాయి. ఈ చదువులలో రుచి ఉన్నవారు దానిలో చేరనివ్వండి, కాని ఇదే సర్వస్వం అనుకుని ఆ పరిధిలోనే ఉంటూ ఉంటే కుదరదు. రాబోయే రోజులలో వ్యక్తిని సమాజాన్ని, ఏ మూసలో వెయ్యాలో దాని యొక్క అనుభూతి ప్రకాశం ఈనాటి చదువులలో ఎంత వెతికినా గోచరించదు. ఎటువంటి మార్పులు రావాలో, ఎటువంటి సృజన అవసరమో, దాని సంకేతాలు కూడా ఈనాటి చదువులలో కనిపించవు. ప్రాచీన కాలములో మేధా లేక విద్య అనే పేరుతో పిలవబడ్డ ప్రతి సమస్యకు పరిష్కారముగల సంజీవనీ విద్య ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈనాడు, ఈ విద్య యొక్క అవతరణ జరుగుతున్నది.

ఈ రోజులలో అవసరమైన కొత్త జ్ఞానము, ప్రేరణల కొరకు స్కూలు చదువుల మీద ఆధారపడతాము. ఎందుకంటే ఒకటి, ఈ జ్ఞానము ఆ చదువులలో లేదు. రెండవది, పుస్తకం కంఠస్తంతో ఆ పని జరగదు. దాని కొరకు ప్రత్యక్ష ఉదాహరణలతో ప్రేరణాత్మక వాతావరణం ఎదురుగా

ఉండాలి. ముఖ్యంగా అధ్యాపకుల స్థాయి ఎలా ఉండాలంటే, విద్యార్థులను తన లాగా ప్రతిభావంతుడిగా, ప్రాణవంతులుగా చేయగలగాలి. వీరు స్వయముగా తయారవటమే గాక తన వెలుగుతో పూర్తి సంపర్కక్షేత్రమును ప్రకాశవంతులు చేయగలగాలి.

ప్రజ్ఞ యొక్క అవతరణ మరియు దాని విస్తరింపచేయుట అసాధారణము, అతివిస్తృతము. దీనిని చదువుకున్నవారు, చదువులేనివారు, స్త్రీ పురుషులు, బాలురు, వృద్ధులు, ఆరోగ్యవంతులు, రోగగ్రస్తులు అందరికీ అవగతమైయ్యే లాగా చేయాలి.

ఈ ప్రపంచంలో ఉన్న 600 కోట్ల మనుష్యులకు వారి వారి భాషలలో యుగచేతన అంతర్గతముగా శిక్షణ ఇవ్వాలి. ఈ ప్రణాలిక ఎంత పెద్దదంటే, కనీసము వంద సంవత్సరాల సమయము కోటానుకోట్ల ధనము, అవసరమవుతుంది. అంతే కాక, అధ్యాపకుల చేర్చుకోవటం వారికి ట్రైనింగ్ ఇవ్వటం అనే పని ఉన్నది. అందువల్ల నేటి పరిస్థితుల అనుగుణ్యంగా యుగశిక్షణ స్వరూపము తయారుచేసుకోవాలి.

పెద్ద పెద్ద ప్రయత్నాలు, మోయలేని పనుల కన్నా ఇప్పటి పరిస్థితులలో వీలైన చిన్న చిన్న పనులు వెంటనే చేయాలి. ఈ ప్రారంభించిన పనులు ప్రతిఫలాలను ఏ విధంగా ఉన్నాయో ప్రజలను చూడనివ్వండి. ప్రతిఫలము సంతృప్తికరముగా ఉంటే, దానిని అందరూ స్వీకరిస్తారు.



ప్రస్తుతమున్న విద్యవిధానముంటే ఉండవచ్చు. కాని దాని చాటున యుగశిక్షణను ఆపజాలము.

యుగశిక్షణలో ఈ విషయములు అవసరము. 1. వ్యక్తిత్వము యొక్క సమగ్రవికాశము మరియు పరిష్కారము. 2. సమాజ నిర్మాణము, దీనికి సంబందించిన పద్ధతుల నవనిర్ధారణ. 3. అర్ధ వ్యవస్థ. 4. బ్రతుకు తెరువు ఎలా సబవుగా పొందవచ్చు. 5. మనిషి యొక్క ఆలోచనలలో ప్రవర్తనలో వ్యవహారములో సౌమ్యత ఎలా పెంచుకోవాలి. 6. ఈనాటి కుటుంబ నిర్మాణ కార్యక్రమములో ఎలాంటి పరివర్తనము చేయాలి? 7. శారీరిక, మానసిక రోగాలకు కచ్చితమైన నివారణ ఎలా పొందాలి? 8. అవాంఛనీయను ఎలా ఎదుర్కోవాలి. 9. ఇప్పటి కంటే సుఖప్రదమైన సరళమైన పరిస్థితుల నిర్ధారణ ఎలా చేయాలి? 10. సద్భావన, సహకార క్షేత్రాలను ఎలా పెంపొందించాలి. 11. తత్త్వదర్శన క్షేత్రంలో మార్పుని ప్రతిరోధించే విశ్వాసములను ఎలా అంతం చేయాలి? 12. రాజతంత్రము మరియు ధర్మ తంత్రముల సమర్ధవంతమైన శక్తులను నూతన యుగానికి అనుకూలముగా ఎలా మలచాలి?

ఇది కొన్ని విషయములపై చర్చ మాత్రమే. ప్రతి ఒక్కటీ అనేక శాకోపశాకలుగా ఎదుగుతుంది. అవి అన్నీ స్వతంత్ర్య క్షేత్రములుగా ఘోషింపబడతాయి. ఇలాంటి పరిస్థితిలో పుస్తకాల ద్వారా ఉపన్యాసముల ద్వారా యుగశిక్షణను ప్రజలకు అందచేయటము చాలా పెద్ద పని.

ఎంతో కాలము పట్టే భవన నిర్మాణముకంటే ఈనాటి అవసరముల కొరకు మన చేతులతో మన సాధనములతో ఒక చిన్న గుడిసె నిర్మించుకోవడం మంచిది.

యుగ సాహిత్య సృజనము ద్వారా నవయుగ నిర్మాణము యొక్క పృష్ఠ భూమి, రూపు రేఖలు ప్రజలకు అందించాలి. ఇది అత్యంత ఆవశ్యకము. ఇది పూర్తిగా చేయలేకపోయినా, కనీసము మార్గదర్శన రూపములో తప్పనిసరిగా అందివ్వాలి. మనిష్యులు దీని ఉపయోగాన్ని అర్థం చేసుకుంటే, ఈ ప్రయోగమును విస్తరింపచేయటానికి ఉత్సాహం చూపిస్తారు.

యుగనిర్మాణ యోజన, శాంతికుంజ్ హరిద్వార్ నుండి, ప్రస్తుత సమస్యల యొక్క అనేక విషయములపై వెలుగు ప్రసరింపచేసే సాహిత్యము ముద్రణ ప్రారంభింపబడింది. కాని ఇది సరిపోదు. ఇది అనేక భాషలలోకి అనువాదము జరగాలి, ప్రచురింపబడాలి. కాని చిన్న చిన్న రచనలు సరిపోవు. విషయమును తర్కముతోటి, ప్రమాణములతో, ఉదాహరణల ద్వారా చెప్పాలి. రాబోయే రోజులలో ఇలాంటి ఆవశ్యకత ఉన్నది. ఎవరి కొరకు ఎదురుచూడకుండా ఉన్నటువంటి సాధనములతో శుభారంభము జరిగింది. నాటిన ఈ అంకురాలు రాబోయే రోజులలో వటవృక్షముల వలె పెరిగి పెద్దవవుతాయని ఆశిస్తున్నాము.



ఈ కార్యక్రమములో చాలా ఇబ్బందులు ఉన్నాయి. మొదటిది మన దేశ జనాభాలో రెండు వంతులు చదువుకోనివారే. వారు ఈ సాహిత్యం యొక్క లాభాన్ని ఎలా పొందగలరు. ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ సమయములో ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న అశిక్షితులైన ప్రజలు ఈ పుస్తకాలను ఎందుకు కొంటారు? మిగిలి ఉన్న చదువుకున్న కొంతమంది వినోదానికి పని వచ్చే మసాలా సాహిత్యం కొంటూంటారు. యుగసాహిత్యం ఇలాంటివి లేకపోయినా, ఎలా కొనిపించాలి? ఇంకొక విషయము – యుగసాహిత్యము కేవలము యుగద్రష్ట మాత్రమే చేయగలదు. రెండవది దాని ప్రచురణకు చాలా డబ్బు అవసరము అవుతుంది. ఐనా కూడా యుగసాహిత్య విక్రయం మెల్ల మెల్లగా జరగటం వల్ల, దీని ప్రచారం, ప్రసారం ఎలా జరుగుతుంది. మొత్తం మీద ఏమిటంటే యుగసాహిత్య సృజనము రాయుట లోనూ, ముద్రణ లోనూ , ప్రచురణలోనూ, విక్రయములలోనూ అనేక ఇబ్బందులు ఉన్నాయి.

అన్ని భాషలలో, స్థానీయ మనఃస్థితి మరియు పరిస్థితిని బట్టి సాహిత్య సృజన జరగాలి. కఠినము, అసంభవము అనిపించే ఈ కార్యక్రమము సర్వత్రా నిరాశజనకముగా ఉన్నప్పటికీ ఈ రోజులలో ప్రారంభించబడింది.

## 2. ఒక లక్ష అధ్యాపకుల ద్వారా విద్యావిస్తారము యొక్క శుభారంభము

యుగ సాహిత్యము యొక్క విక్రయానికి పెద్ద ప్రాముఖ్యత ఇవ్వకుండా చదవగలిగే వారికి చదవటానికి, చదవలేని వారికి వినటానికి ఒక ప్రణాలిక వెయ్యగలగాలి. ఇలాంటి ప్రణాలిక చాలా అరుదుగా చూస్తాము.

ప్రతి యుగశిల్పి రోజుకి 20పై, రెండుగంటల సమయదానము, ప్రస్తుత జ్ఞానయజ్ఞానికి ఇవ్వవలసినదిగా చెప్పటమైనది. ఈ డబ్బుతో ప్రతినెల క్రొత్తగా ముద్రించబడిన సాహిత్యం కొనటము, దీనిని స్వయముగా చదవటం, కుటుంబములోని వారి చేత చదివించడం లేదా వినిపించడము, ఝోలా పుస్తకాలయము ద్వారా తన పరిచయస్తులతో, చదువుకున్న వారితో సంప్రదించి యుగసాహిత్యము వారికి ఖర్చులేకుండా వారి ఇంటికి వెళ్ళి ఇవ్వటం మరియు చదివిన తరువాత తిరిగి ఆ పుస్తకమును తిరిగి తీసుకొనటము చెయ్యాలి. క్రొత్త పుస్తకాలు చదవటానికి ఇచ్చే క్రమము తయారు చేయాలి.

ఈ పద్ధతి ఎల్లప్పుడూ నడుస్తూ ఉండాలి. చదవగలిగిన వాళ్ళు, చదువులేనివారికి వినిపించాలి. ఇద్దరు వ్యక్తులు కలిసి వందమంది చదవగలిగిన వారి చేత చదివించి, రెండువందల మంది చదువు లేని వారికి వినిపించే, మూడు వందల మంది గల సమూహాన్ని



తయారు చేయవచ్చు. దీనిని ఒక యుగశిల్పి యొక్క 20పై. అంశదానము, రెండు గంటల సమయ దానము ద్వారా సునాయాశముగా సాధించవచ్చు. ఈ సాహిత్యమంతా సంచాలకుని ఇంటి లైబ్రరీ నుంచి స్వజనులు, సంబంధీకులు, ఇరుగు పొరుగువారు, పరిచయస్థులు, ఏ ఖర్చు లేకుండా చాలా కాలం వరకు చదువుతూ, చదివించుచూ ఉండగలరు.

చూడటానికి, వినటానికి ఈ ప్రక్రియ విచిత్రముగా ఉండవచ్చు. కాని పని చేసే వారికి ప్రపంచములో ఏ పని కష్టతరమైనది కాదు. శాంతికుంజ్ తో సంపర్కము పెట్టుకున్న చాలా మంది ఈ ప్రక్రియను ధర్మకర్తవ్యముగానూ, ఒక ఉచ్ఛస్థరీయమైన పరమార్ధముగానూ భావించి శ్రద్ధాపూర్వకముగా చేయుచున్నారు. ఈ విధముగా యుగసాహిత్య పాఠకుల సంఖ్య కోట్ల వరకు చేరింది, యొగసాహిత్యము కొనే వారి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ.

అఖండ జ్యోతి మన మిషన్ యొక్క ప్రముఖ మాస పత్రిక (హింది). ఇది అన్య భాషల అనువాదములతో కలుపుకుని సుమారుగా 5 లక్షల కాపీలు ప్రింటవుతాయి. (ప్రస్తుతం 25 లక్షలు). పాఠకులకు నిర్దేశించినది ఏమనగా ప్రతి ఒక్కరూ ఐదు మంది చేత చదివించటముకానీ, వినిపించటము కానీ చేయాలి. మిషన్ యొక్క సూత్ర సంచాలకులు ఈ ప్రక్రియను సంరచనాత్మక సంపత్తిగా గుర్తించారు. తమ పాఠకుల భక్తి శ్రద్ధలపై వారి అకుంఠిత దీక్షపై అపార నమ్మకముంచారు.

ప్రాచీన కాలంలో విద్యావిస్తారకులు, విద్యార్థులకు చదవు నేర్పడమే కాక విద్యార్థులను వెతకటం, ఒక చోట చేర్చటం, వారిని ఉత్సాహపరచటం మొదలైన పనులు ఇతరుల మీద ఆధారపడకుండా స్వయముగా చేసేవారు. సాధనముల మరియు సహయోగము ప్రతి పనిలో అపేక్షిస్తూంటాము. విద్యా విధానములో అది లేకుండా జరిగిపోవాలంటే అది సాధ్యం కాదు. ఐనా ఒక విషయం గుర్తుంచుకోవాలి. సమర్థవంతమైన ఐస్కాంతము తన చుట్టుప్రక్కల ఉన్న చెదిరిపడి ఉన్న ఇనుప కణాలను తన స్వయంశక్తితో తనవైపు లాక్కుంటుంది, దరి చేర్చుకుంటుంది. అంటించుకుంటుంది.

విద్యావిస్తరణ అనే అభినవ ప్రణాళిక యొక్క క్రియాన్వయము ఈ తథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అల్లికచేయటమైనది. 25 లక్షల తలకాయలు, 50 లక్షల భుజదండాలతో అధికాంశులు నిరుత్సాహముతో, నిష్క్రియంగా ఉండవచ్చు, సంకీర్ణ స్వార్థము అనే బురదనుండి, ఈ ఆపదలకాలము పిలుపు విని బయటకు రాకపోవచ్చు. కాని ఒక లక్ష పరిజనులను యుగచేతన యొక్క వెలుగువిస్తారణకు సమకూర్చగలమనే విశ్వాసముతో ఉన్నాము. ఈ విశ్వాసము, భావనాత్మకమైన కల్పనాధారముగా కలిగినది కాదు. గత 80 సంవత్సరముల కాలములో నిరంతర సేవా కార్యక్రమములో పొందిన అనుభవము వల్ల యుగశిల్పులు పూర్తి సమయము ఇవ్వలేకున్నా రెండు నుంచి నాలుగు గంటల సమయము సునాయాసముగా ఆపత్కాల అవసరమునకు వినియోగించగలరని



ఆశిస్తున్నాము.

సమయదానము, అంశదానము అనే రెండు నియమాలు ప్రజ్ఞా పరిజనులకు తమ తమ క్షేత్రాలలో వినియోగించడమనేది అనివార్య కార్యక్రమముగా చెప్పబడినది.

భావనా రహిత క్రూరులు సంకీర్ణ మనఃస్థితి కారణముగా అది లేదు, ఇది లేదు, టైము లేదు అనే కారణాలు ఎప్పుడూ రెడీగా ఉంటాయి. వారి ఏకైక లక్ష్యం ఇతరులను పిండుకోవటం. తన దగ్గర ఉన్నది ఇతరులకు ఇవ్వాలంటే మహా బాధ కలుగుతుంది. ఇటువంటి వారు మన పరివారములో ఉండవచ్చు. కాని 25 లక్షల మందిలో ఒక లక్ష మంది ఆ ఆపత్కాలములో రోజుకి 20 పై. మరియు రోజుకి రెండు-నాలుగు గంటల సమయము లోక కళ్యాణము కొరకు వెచ్చిస్తారని విశ్వసించుటమైనది.

ఈ సమయము, డబ్బు, తన క్షేత్రములోనే విద్యావిస్తార నిమిత్తము ఖర్చు చేయాలి. అన్యులకు ఇవ్వనవసరము లేదు. తనే తన సమయము, డబ్బు ఉపయోగించినట్టైతే ఇతరులు మోసము చేస్తారనే సందేహము ఉండదు.

సేవ సాధన యొక్క ఈ పద్ధతి ఉపయోగించి ప్రారంభములోనే ఒక లక్ష మంది అధ్యాపకులు, ఒకొక్కరూ వంద విద్యార్థులతో ఒక కోటి విద్యార్థులతో సంపర్కం స్థాపించి, వారికి నవయుగానికి అనురూపమైన ప్రేరణ ఇవ్వటంలో సమర్థులవుతారు. అనుకున్న దాని కన్నా ఎక్కువ ఫలితాలు లభిస్తే ఐదు లక్షల పరిజనులు

ఐదు కోట్ల విద్యార్థులను తయారు చేయటం సాధ్యం అవుతుంది. ఈ పరిస్థితిలో ఇప్పుడు సంపర్క క్షేత్రంలో ఉన్న 25 లక్షల పరిజనులగు వర్తింపచేస్తే ఇరవై ఐదు కోట్ల మందికి విద్యాదానము జరిగే కార్యక్రమము మొదలైందని నమ్మవచ్చు.

మన ఇంటి – కుటుంబ పరిధిలో ఏమి చేయగలుగుతాము? కాని ఇంత చిన్న పరిధిలో ఉండవలసిన అవసరం లేదు. దొంగలు, దోపిడీ దొరలు, వ్యసనపరులు, గూండాలు, వ్యభిచారులు తమ తమ క్షేత్రాలలో ఎంతో మంది కొత్తవారిని ప్రభావితం చేస్తూ తమ సహయోగులుగా చేసుకోవటం మనము చూస్తూ ఉంటాము. అటువంటప్పుడు ఉత్కృష్ట ఉద్దేశ్యము కొరకు మంచి మనస్సుతో నిష్ఠ గల్గిన వారిని కలుపుకునే ప్రయత్నం చేసి వారిలో ఉత్సాహంనింపి ప్రయత్నం చేస్తే మన పరివారమును పెంచుకొనలేమా?

ప్రజ్ఞా పరిజనులు ఒకటి నుండి ఐదు, ఐదు నుండి ఇరవై ఐదు, ఇరవై ఐదు నుండి నూట ఇరవై ఐదు అవటానికి ప్రయత్నశీలురుగా ఉండమని కోరటమైనది. 1:5 ప్రణాలిక సర్వముగా పనిచేసినచో 4–5 అంచలలో 80 కోట్ల జనాభాను సృజన చేతనత్వముతో కలుపుకోగలము. మన ఈ కార్యక్రమము సర్వజనులకి, సార్వభౌములకు, అన్ని జాతులవారికి, అన్ని మతాలవారికి సమాన రూపముగా వర్తిస్తుంది. సూర్యకిరణములు ఒక చోట ప్రారంభమైన విశ్వమంతా వ్యాపించినట్లే యుగ చేతన ఎక్కడో ప్రారంభమైన విశ్వమంతా వ్యాపించితీరుతుంది.



# 3. సంజీవని విద్యను వ్యాపింప చేయండి

ఇక్కడ ఉత్సాహవంతులు, సామర్థ్యవంతుల గురించి చర్చిస్తున్నాము. వారు తమతమ పనులు చక్కగా చేసుకుంటూ ఇతరులకు కూడా సహాయం చేయగల స్థితులో వుంటారు. గోరె తన ఉన్నిని బహుమతిగా ఇవ్వటానికి సిద్ధ పడి వుంటుంది. చెట్లు తమ ఆకులను, పూలు,పండ్లు, కలపను పంచటానికి వెనకాడవు. అటువంటప్పుడు మనిషిలో కూడా కొంత ఉదార స్వభావం వుండాలి. వెయ్యి మందిలో ఒక్కరైనా మానవీయ స్థాయిని గుర్తుంచుకుని మంచి చేసేందుకు భాధను దూరం చేయగల ఏదో ఒక పనిలో నిమగ్నమై వుంటారని ఆశిస్తున్నాము.

8 గంటలు ధన సంపాదన లోను ,7 గంటలు నిద్రకు,5 గంటలు ఇతర పనులకు వినియోగించినా 20 గంటలలో దిన చర్య చక్కగా చేసుకొనవచ్చు. రెక్కాడితే కాని డొక్కాడని వారి దగ్గరకూడా పరమార్థి ప్రయోజనము కొరకు వినియోగించటానికి 4గంటలు మిగిలివుంటుంది. ఇంకా గవర్నమెంట్ పెన్షన్ పుచ్చుకునే వారిలో 80వ సంవత్సరము వరకు శారీరిక మానసిక శ్రమ చేయగల వారి సంఖ్య చేలా పెద్దది. వారు అంతరాత్మ పిలుపును విని యుగధర్మం యొక్క సవాల్‌ని స్వీకరించి,ఎటువంటి ఇబ్బంది లేకుండా, జీవితాన్ని ఈ విధముగా సద్వినియోగము చేసుకొనవచ్చు.

ఎవరి పిల్లలు అయితే సంపాదన ప్రారంభించరో వారిలో చాలా మంది నిష్క్రియ జీవితము గడుపుతూ ఉంటారు. పోరంబోకులుగా సమయమును వృధా చేస్తుంటారు. చాలా మంది డబ్బు బాగా

సంపాదించి లేదా చాలా ధనమును వారసులుగా పొందినవారు ఉన్నారు. వారు తలుచుకుంటే ఈ డబ్బును బ్యాంకులో జమ చేసి లభించే వడ్డీతో జీవితము గడప వచ్చు. పిల్లల భాధ్యత నెరవేర్చవచ్చు. వీరి దగ్గర టైమే టైమ్. వీరి మనస్సు బురదలో పెరిగే కమలము వలె కొద్దిగా పైకి వచ్చి, ఆధ్యవంతమైన ఆలోచనల వైపు తిరిగ గలిగితే యుగ ప్రశిక్షకులు పెద్ద సేన యుద్ధానికి తయారయిందని భావించ వచ్చు. సాధు బ్రాహ్మణులు పురోహితుల వర్గం ధర్మ ఆధారంగా జీవనోపాధి పొందుతారు. వారికి తప్పని కర్తవ్యం ఏమంటే నిష్ఠావంతులుగా వుండటం.

మహిళలలో కూడా కొంతమంది వంట మనిషి గాని చాకలి గాని పని చేస్తున్న కొంచెం తీరుబాటు చేసుకో గలుగుతారు. వీరు యుగధర్మ అవసరాన్ని బట్టి ఎంతో కొంత సమయదానము అంశదానము చేయగలరు. విధవలు విడాకులు పొందిన స్త్రీలు చాలా సంఖ్యలో వున్నారు. వీరు అర్థము లేని శ్రబలో బిజీగా వుంటారు. కొంత మంది స్త్రీలు కొన్ని కారణముల వలన అవివాహితులు వుండిపోతారు. వీలు నిరాశ్రితులు కావటం వల్ల ఉద్యోగము చేసి, ఆ డబ్బును ఆమె సమీప బంధులపె కుమ్మరిస్తుంటారు. ఇటువంటి దేవతడలు తమను దురదృష్టవంతులుగా భావిస్తారు. వారు నిజానికి చాలా అదృష్టవంతులు. ఎందుకంటే భగవంతుడు వారిని బందీలుగా, దాసీలు అనే జీవన యాతన నుండి తప్పించాడు. ఇంటికి కోడలు రాగానే మధ్య వయస్సులో వున్న అత్తగార్లు ఇంటి పనిని వదిలించు కుంటారు. సంపన్న కుటుంబాలలో పనులన్ని నౌకర్లు- చాకర్లు



చేస్తుంటారు. ఇంటిలోని మహిళలకు టీ.వీ చూడటము, రేడియో వినడము, నవలలు చదవటము వంటి పనులతో కాలము వ్యర్థం చేస్తుంటారు. ఇలాంటివారి సముదాయం కూడా చాలా పెద్దది. మహిళా ఔన్నత్యం కొరకు వీరు చాలా చేయగలరు.

పై సముదాయము తీరిక లేదని చెప్పి, మనము ఊహించలేని కారణాలు చెప్పి ఈ సమయములో మహిళా అభివృద్ధి కొరకు చేయవలసిన ప్రయత్నాల నుంచి తప్పించుకోనజాలరు.

ఈ రోజుల లో అధిక సంతతి వలన, పృథ్వీమాత భూ భారము పెరిగి త్రాహి- త్రాహి అంటున్నది. ఈ ఆపత్కాలము లో సంతతి వద్దు అనే స్త్రీ పులరుషులు తెలివైన వారుగా, దూర దర్శులుగా గుర్తింపబడతారు. వారివురు కలిసి 1+1=11 అనే ఉదాహరణగా నిలువ గలరు. పిల్లల బాదరబంది లేక పోవటము వల్ల యుగ ధర్మ నిర్వహణకు 11 రెట్లు ఎక్కువ పని చేయగలరు.

ప్రసవ బాధతో 13% మహిళలు మృతి చెందుతున్నారు, చాలా మంది రోగాలతో, దుర్బలత్వము తొ జీవితము గడుపుతున్నారు. భార్య ఇలా జీవన మృతులుగా వుండటానికి కారణమైన భర్తలను ఏమనాలి? వీరు డబ్బు బాగా గనిస్తారు. కాని మంచి సంస్కారాలు అందించ లేక పోవటము వలన పిల్లలు చెడుఅలవాట్లకు లోనవుతారు, అనేక సామాజిక సమస్యలు తెచ్చి పెడతారు. పిల్లలు కావాలనే మూర్ఖత్వము నుంచి బయిటపడితే, అనేక మహిళలు నారీ ఉత్కర్షకు కృషి చేయగలుగుతారు. ఒక రకముగా క్రొత్త క్రాంతిని తీసుకురాగలరు.

సమస్య తీరిక లేక పోవటము, వనరులు లేక పోవటము కాదు.

ప్రజల మీద సైతాను యొక్క నీడ నిర్లక్ష్యము క్రూరత్వము, నీచమైన స్వార్ధ రూపములో పడ్డది. ఇదే సంయమనమునకు, పరమార్ధ సేవ. మార్గములో అడ్డంకులు గా వుంటాయి. వీటిని తగ్గించటము కాని తీసివేయటం కానీ చేయగలిగితే చదువుకున్నవారు, చదువుకోనివారు, ఆడయినా మొగయినా ఎంతొకొంత యుగ అధ్యాపకులుగా చిన్న, పెద్ద కార్యములు నిర్వర్తించగలరు, మహాకాలుని అవసరాలలో చాలా భాగము తీర్చగలరు.

ఒకానొక సమయములో అన్ని దేవాలయాలు గురుకులాలు, అరణ్యకాలు,ఆశ్రమములు,తీర్ధములు ఈ పని కొరకే తమ శక్తిని ఉపయోగించేవారు. వీటిలో బ్రహ్మర్షి, రాజర్షి, దేవర్షి, ఋషి, మనీషుల చాలా పెద్ద సంఖ్యలో వుండేవారు. వారి దగ్గరకు వచ్చిన వారిని యోగ్యతను బట్టి శిక్షణ ఇచ్చేవారు,తద్వారా వారు ఔన్నత్యము పొందే, ఎత్తుకు ఎదగగలిగేందుకు సహాయము లభించేది. ఈ విధముగా పిల్లల నుండి వృద్ధుల వరకు సంజీవని విద్య యొక్క జ్ఞానము కలిగి వుండేవారు. ఈ విద్య వల్ల దేవమానవ స్థాయిని చేరుకునేవారు. ఇటువంటి వారు ఎక్కడ నివశిస్తారో ఆ స్థలము సహజముగానే స్వర్గతుల్యం అయ్యేది. ఇలాంటి వాతావరణము పూర్వ కాలములలో వుండేది. ఇప్పుడు అదే ప్రక్రియ వినియోగిస్తే మరల సత్యయుగము వస్తుందనుట లో సందేహము లేదు.

శిక్షణ పద్ధతిని శిక్షకులకు అందించటానికి శాంతికుంజ్ నిశ్చయించుకున్నది. దీని కొరకు స్వాధ్యాయ సత్సంగాలు కాకుండా చిన్న పెద్ద సమరోహాలు ఏర్పాటు చేయటమైనది . దీని ఆకర్షణ తో జన సముదాయమును ఏకత్రితముచేసి శిక్షణ ఇవ్వగలరు.



## 4. మహా విద్య అవతరణ, అభ్యుదయము

అగ్ని యొక్క ఊర్జా ఎక్కడ ఉత్పన్నమయినా, దాని చుట్టు ప్రక్కన వాతావరణములో ఊర్జ నింపకుండా వుండదు. ఇలాగే సుగుంధము, ఎక్కడ సుగంధము వుంచినా అది చుట్టు ప్రక్కల వ్యాపిస్తుంది. విద్య విషయములో కూడా ఇలాగే భావించాలి. గంగ ఒక శిల మీద దిగవచ్చు. కాని ఆ జలధార, దాని సీతలత ఎంతో దూరం దూరంగా విస్తరిస్తుంది. దుర్భుద్ధి కూడా చుట్టు ప్రక్కల వాళ్ళని తన ప్రభావము లోనికి లాక్కుంటుంది. కాని సదావయముల ఆన క్షేత్రము, స్వభావము వుంటుంది. అది చల్లని మలయ మారుతం వలె దూర దూర ప్రదేశాలలో తన ప్రభావము చూపిస్తుంది. సూర్యుని యొక్క కాంతి కూడా ధర్తీ యొక్క అన్ని మూలలకి వెళ్తునే వుంటుంది. ప్రజ్ఞ యొక్క స్వభావము కూడా ఇదే విధముగా విస్త్రుతమైన క్షేత్రాన్ని ప్రభావితము చేస్తుంది.

20వ శతాబ్ధములో సైన్సును అడ్డంగా పెట్టుకుని చేసిన అనాచారములపై నియంత కు చాలా క్షోన కలిగింది. వారు ఆ అవాంఛనీయ కార్యమును చాల కాలము జరుగనియ్యరు. గొప్ప పరివర్తనల తయారు జరుగుతున్నది. 21వ శతాబ్ది ఉజ్వల భవిష్యత్తు రచన ఈ ఆధారవముపై జరుగుతున్నది. ఈ ప్రక్రియ లో ప్రముఖమైన పని ఒక్కటే. దానిని ప్రజ్ఞాయుగ అవతరణ అని అనవచ్చు. విచార

క్రాంతి, జ్ఞాన యజ్ఞమనే పేర్లు కూడా దీనికి ఇవ్వబడ్డాయి. దీనినే విద్యావిస్థారమన్నా ఏమి ఇబ్బందిలేదు.

పొట్ట నింపుకునేందుకు పనికి వచ్చే చదువులకు కొదువ లేదు, రోజు రోజుకు ఇవి ప్రగతి చెందుతున్నాయి. వీటిని విక్రయించే దుకాణాలు సందు గొందుల యందు, గ్రామాలలో , నగరాలలో చాల వేగముగా తెరవబడుతున్నాయి. దీని కొరకు పెద్ద సంఖ్యలో అధ్యాపకులను నియమించటము జరుగుతుంది. చదువుకునే వారి కొరత లేదు. వారు ఉద్యోగాన్వేషణలో పెద్ద సంఖ్యలో అక్కడ చేరుతున్నారు. ఒక్కొక్కసారి వాటిలో ప్రవేశము దొరకదు. దీనిలో సఫలము కాని వారికి ఉద్యోగము సంపాయించుకోలేదు. వారు నిరాశ నిస్పృహల కోట్టుమిట్టకు తుంటారు. అనుచితము, అవాంఛనీయము మార్గాల వైపు వెళ్తుంటారు. ప్రస్తుత శిక్షణ పద్ధతి యొక్క లోపాలను చూస్తుంటే దానిపై క్షోభ పెరుగుతున్నది.

ప్రస్తుత అనౌచిత్యాన్ని ఎదుర్కునేందుకు జీవితాన్ని సక్రియము చేసేందుకుఅవసరమయ్యే విద్య 21వ శతాబ్ధముతో పాటు దిగ్దిగంతములను ప్రకాశవంతము చేయటానికి ఉషాకాలమువలె అవతరిస్తున్నది. అది తప్పక  విస్తరిస్తుంది. శిక్షణ కొరకు అక్షర జ్ఞానము అవసరము. కాని విద్యతో పాటు జోడింపబడిన ఆదర్వముల ఉత్కృష్టత, ఆదర్వముల సిద్ధాంతములను హృదయంగమము చేసుకొనుటకు అక్షరజ్ఞానము అనివార్యము కాదు.



క్షేత్ర విస్తారము చూచి కావలసిన సరంజామా చేకుర్చటానికి పెద్ద ప్రయత్నాలు చేపట్టాలి. ఇది ఒక క్షేత్రానికి లేదా ఒక దేశానికి సంబంధించినది కాదు. యావత్ ప్రపంచానికి దీని అవసరమున్నది. ప్రపంచములో వున్న చదువుకున్నవారు, చదువులేని వారు, ధనవంతులు, బీదవారు, సేవకులు, యజమానులు , స్త్రీ, పురుషులు అందరు ఒకే రకమైన తృష్ట, ఆవస్యకత  కలిగివున్నారు. అలవాట్లలోను, భావనలోను ఆచార వ్యవసారముల లోను అనౌచిత్యం. చోటచేసుకున్నందువల్ల లెక్కలేనన్ని సమస్యలు తయారయ్యాయి. చెత్తాచెదారము నుండి అవాంఛనీయమైన క్రిమికీటకాలు ఉత్పన్నమవుతాయి, రోగాలు కలిగించే బాక్టీరియా, వైరస్‌లు మిడతల దండువలె పరిగెత్తుతాయి. కురూపత, దుర్బలత వీటితో కలిసేవుంటాయి. ఇదే దుర్గతికి కారణము అన్నిచోట్ల ఎంతో కాంతి కనిపిస్తుంది. వీటిని నివారించాలి, నిర్మూలించాలి. దీనికొరకు చెత్త తీసివేయటమే గాక సున్నం వేయాలి లేదా పేడ అలకాలి లేదా ఫినాయిల్ వంటి క్రిమినాశక పదార్ధములను చల్లాలి. ఈ రెండు పనులు విద్యావిస్తరయ ద్వారా మాత్రమే సంభవము. ఇక్కడ విద్య యొక్క సరియైన అర్ధము తెలుసుకోవాలి. ఇది అక్షర జ్ఞానము వరకే కాదు, ముందు చూపు, వివేకము, మమతల తో కూడిన భారసంవేదనల తో అవిచ్ఛిన్నరూపముగా కలిసే వుంటుంది.

విద్య యొక్క లాభము పరోక్షమైనది. దీని ద్వారా వివేకము

అభివృద్ధి చెందుతుంది. నీరు, పాలు వేరు చేసే రాజహంస ప్రవృత్తి జాగృతమవుతుంది. వ్యక్తిత్వము పరిష్కృతమై ప్రతిభ రాణిస్తుంది. సంపన్నత థక్కువగా ఉండవచ్చు. కాని అతని శాలీనత అతనిని దేవమానవుని స్థాయికి చేరుస్తుంది. వీరిని నరరత్నములుగా లెక్కించవచ్చు. వీరు సంస్కారకర్తలుగా గుర్తించబడతారు. ఈ విశేషతలు ఆదర్శముల స్థాయిలో ఉండటం వల్ల సగటు మనిషికి దీనికి ధ్యాస ఉండదు. ఆత్మ సంతోషము, లోక సన్మానము మరియు దైవీ అనుగ్రహము గొప్పతనము ఎప్పుడు వినని వాడు వాటిని పొందటానికి ఎలా ప్రయత్నం చేస్తాడు? ఈ రోజుల్లో డబ్బే దైవమయింది, ధన సంపాదన కొరకు శ్రమ, సాధనములు పెద్ద ఎత్తున వినియోగించటానికి అత్యంత ఆతృతతో ఉన్నారు. కోరికలు, తృష్ణ, అహంకారం – ఇవి తప్ప ఇంకేమీ తలంపుకు రానివారు దురాశతో, భోగలాలసతో, మత్తు ఆరోహణ చెందినప్పుడు విద్య, బ్రహ్మవిద్య, ఆత్మజ్ఞానముల స్వర్గీయ దృష్టికోణము మరియు జీవనముక్తలాంటి దీచ్చస్తరీయమైన విషయముల గురించి ఎవరు ఎందుకు వింటారు? ఏమి అర్థం చేసుకుంటారు. ఆ దిశలో ఏదైనా చేయటం, నియమాలుపాటించటం చాలా దూరపు విషయాలు.

ఈనాడు బురదలో పొర్లుతున్నా,రేపు స్వచ్ఛమైన వాతావరణము అవసరమవుతుంది. అది లేకుండా ఎదగలేరు. కార్యక్షేత్రము చాలా పెద్దదని గుర్తుంచుకోవాలి, అది దుష్కరమైనది



కూడా. దీనిని సఫలీకృతము చేయటానికి మానవ ప్రయత్నం కొంతవరకే పనిచేస్తుంది. సమస్య పూర్తి ప్రపంచానికి సంబంధించినది, 600 కోట్ల మానవులకు సంబంధించినది. వీరు తల్లక్రిందుల దిశలో పోతున్నారు. పెద్ద సుడిగాలిలో వీరు కొట్టుకుపోతున్నారు. ఎప్పుడైనా నేల మీద పడవచ్చు. నడ్డి విరిగే లాంటి సంకటములలో పడవచ్చు. అందువల్ల జరుగుతున్న మార్పులు అనివార్యము.

600 కోట్ల మానవుల ఆలోచనా ప్రవాహము మానవ మర్యాదలను ఉల్లంఘించటానికి అలవాటు పడ్డది. ఆలోచనలో నికృష్టత, ఆచరణలో భ్రష్టత అసాధరణగా పెరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితిని మార్చటం ఒక నియంత నియమాలకు మాత్రమే సాధ్యము. ఈ కార్యములో పాలుపంచుకునే వ్యక్తులకు శ్రేయసౌభాగ్యములు పొందే అవకాశము లభిస్తుంది.

విద్య యొక్క గొప్పతనాన్ని చెప్తూ పండితులు ఇలా అన్నారు, "విద్యయామృతరుస్తుతే", "సా విద్యయా విముక్తయే", "విద్యాదదాతి వినయం" మొదదలైనవి. మానవుని గుణ, కర్మ, స్వభావములలో దీతృష్ట ఆదర్శములను చేర్చగలిగితే అదే విద్య. దీనినే సంజీవని విద్య అంటారు. దీనితో పాటు సుఖ, శాంతి ప్రగతి ముడిపడి ఉన్నాయి. దీనిని ఉపేక్షించినచో భౌతిక ప్రగతి సాధ్యం కాదు. ఆధ్యాత్మిక ఉన్నతి అసలే ఉండదు.

# 5. వెలుగుతున్న దీపాలే ఆరిపోయిన దీపాలను వెలిగిస్తాయి

మహాప్రళయ దినములలో సర్వత్ర సముద్రము యొక్క ఉప్పునీటితో నిండి ఉన్నది. సముద్రములోపల లోతైన బురద ఉండేది. అప్పుడు ఒక చమత్కారము జరిగింది. నీటిపైన ఒక కమలము ఉద్భవించినది. దానికి సహస్ర దళములు ఉన్నాయి. కమలము మధ్యనుండి బ్రహ్మ దీత్పన్నమయ్యాడు. ఆయన వేదజ్ఞానము యొక్క శబ్ధ తరంగాలతో సృష్టి ప్రారంభించాడు. ఆ తరంగాల ప్రభావము వల్ల సాధనములు, సౌందర్యము బయటకు వచ్చాయి, కలిసాయి. చేతన సృష్టి ఆ ప్రయత్నము యొక్క ఫల స్వరూపముగా నిర్మించబడింది.

పౌరాణిక కథ యొక్క వాస్తవికత గురించి భిన్న అభిప్రాయములు ఉండవచ్చు. కాని ఇప్పుడు ఉన్నవి ఆపద కాలములో చమత్కారం వంటి ఉద్భవము జరుగుతుందనటానికి ఎలాంటి సందేహము లేదు. సహస్రదళములు తప్పక వికసిస్తాయి, వాటి నుండి బ్రహ్మ చేతన ప్రకటితమై, తల్ల క్రిందులుగా ఉన్న దాన్ని తిప్పి సరిచేసి, సుఖప్రదమైన పరిస్థితులను నిర్మిస్తుంది. దీనినే బురదలోనుంచి కమలము అని అనవచ్చు.

21వ శతాబ్దము యొక్క ప్రారంభిక బుడగలు శాంతికుంజ్ నేలను పగలగొట్టుకుని ఉద్భవించాయి, ఉడుకుతున్నాయి. రాబోయే రోజులలో ఇది ఒక సెలయేరులాగా ప్రవహిస్తే ఆశ్చర్యపడకూడదు.



మొదట నీటి ఆవిరి నెమ్మదిగా బయటకు వస్తుంది. కాని కొద్ది సమయములోనే పెద్ద మేఘాలయి కురుస్తాయి. ఇది ఆశ్చర్యకరమైన సంఘటన కాకపోతే మరేమిటి? ఆవగింజంత చిన్న విత్తనము విశాలమైన వటవృక్షముగా పెరిగిపెద్దదవటము ఆశ్చర్యమైన విషయమా? ఈ సృష్టిలో ఇటువంటి ఆశ్చర్యములు అడుగడుగున కనిపిస్తుంటాయి. సత్యమేమిటంటే ఈ ప్రపంచములో ఏమి జరిగిందో, ఏది జరుగుతున్నదో, ఏమి జరుగబోతున్నదో, అది అంతా సృష్టి యొక్క చమత్కారముల శృంఖల గాక ఇంకేమి అనలేము. వెంట్రుక మొన అంత చిన్న క్షుద్రమైన శుక్రాణువు ఐదున్నర, ఆరడుగుల సర్వాంగ సుందరమైన మనిషిగా మారగలిగినప్పుడు దీనిని చమత్కారము గాక మరి ఏమంటాము? గ్రహ నక్షత్రాలు ఆకాశములో వ్రేలాడుతున్నాయి, చాలా వేగముగా తిరుగుతున్నాయి. ఇది అసంభవాన్ని సంభవం చేయటం కాదా?

మనిషి ఎంత? అతని సామర్థ్యం ఎంత? ఎంత ప్రయత్నించినా అతని సామర్థ్యానికి ఒక పరిధి ఉన్నది. కాని భగవంతుని విషయములో ఇలా ఉండదు. ఆయన చూస్తూండగానే ఋతువులను పరివర్తన చేస్తూంటాడు, ఆ అలౌకిక దృశ్యాన్ని చూచి ఆశ్చర్యపడటం తప్ప మరేమీ చేయులేము. మనిషి అలా చేయాలనుకున్న అతని పురుషార్థముతో అది సాధ్యం కాదు.

అవతారముల పూర్ణ శృంఘలను అవగాహన చేసుకున్నట్లైతే,

ఆ అవతరణ అసంభవాన్ని సంభవము చేసి చూపటానికి మాత్రమే జరుగుతుందని తెలుస్తుంది. ఆయన నిరాకారుడు, ప్రాణులవలె ప్రయత్న పురుషార్థములు చేయజాలడు. అయినప్పటికి మనుష్యులలో కొంతమందిని ఎన్నుకుని, వారిలో గాలిని నింపి, ఒక చిన్న బెలూనుని ఆనపకాయంత విశాలము చేయగలుగుతాడు. హనుమంతుడు, అంగదుడు, అర్జునుడు, నారదుడు, బుద్ధుడు, గాంధి వంటి శృంఖల చాలా పెద్దది, వీరు మనుష్య శరీరధారి అయినప్పటికి మహా ప్రయోజనకరమైన పనులు చేసి చూపించారు. వీటిని అద్భుతమైనవిగా, అలౌకికమైనవిగా చెప్పుకోవాలి. ఒకసారి విశ్వామిత్ర మహర్షి, బ్రహ్మ సృష్టించిన సృష్టితో సమమైన రెండవ సృష్టి చేయటానికి సంకల్పించాడు. ఇలాంటి విషయములు బుద్ధి ద్వారా చాలా కష్టముతో సాధించవచ్చు. అగస్త్యఋషి మూడు గుటకలలో సముద్రాన్ని ఎండగొట్టాడు. ఇటువంటి పనులవెనుక భగవంతుని శక్తి పని చేయటం చూస్తే, అది ఆశ్చర్యం అనిపించరాదు.

చాలా సమయము దుర్మతి వలన వచ్చిన దుర్గతి సహించాము. ఇప్పుడు దానిని త్రిప్పి, సరియైన స్థితిలోనికి తీసుకురావటానికి ప్రణాళిక వేస్తే, మనుష్యులకు ఇంత విస్తృతమైన పని చేయలేరని భావించరాదు. మనిషి చాలా కష్టమైన పని కావచ్చు, కాని ఆకాశములో అసంఖ్యాకమైన గ్రహ నక్షత్రాలను తోరణములుగా ఉంచిన వానికి సదాశయముతో నిండిన ప్రయోజనములను సాధించటం ఎలా కఠినమవుతుంది?



మొదట చిన్నగా మొదలైనది నవ్వు తెప్పించవచ్చు. అయినప్పటికీ అది కొద్ది సమయములోనే ఎక్కడి నుండి ఎక్కడ దాకా వెళ&రీళంది. బుద్ధుడు, గాందీ వారి ఆందోళనను ప్రారంభించినపుడు ఎవరు పట్టించుకోలేదు. కాని సమయము కలిసి వచ్చినప్పుడు అవి ఎంత గొప్ప ఫలితాలు ఇచ్చాయో చూచి ఆశ్చర్యపోవలసిందే.

యుగసంధి మహాపురశ్చరణలు గత రెండు సంవత్సరాలుగా శాంతి కుంజ్‌లో జరుగుతున్నాయి. దీని శాఖోపశాఖలుగా వేల స్థానాలలో, లక్షల మంది మనుష్యులు కలిసి వచ్చారు. ఈ సంవత్సరము నుండి యుగశిల్పుల ప్రశిక్షణ పెద్ద ఎత్తుదీన జరుగుతుంది. దీని ద్వారా నెమ్మదిగా నడుస్తున్న ప్రయత్నాలకి రాకెట్ వేగము తోడవుతుంది. గత సంవత్సరము 9 రోజుల, నెల రోజుల ప్రవిక్షణ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమము ఇప్పుడు ఎంత వేగవంతం అయిందంటే 4 రెట్లు, 100 రెట్లు వేగముతో ముందుగు వెళ్తాయి. 2000 సంవత్సరం నాటికి పూర్తవుతాయి.

విద్యాలయాల భవంతులు నిర్మించబడతాయి. ఫర్నీచర్ ఏర్పాటు చేయబడుతుంది. కాని అన్నింటికంటే ముఖ్యమైనది అధ్యాపకులను ఎన్నుకోవటం మరియు వారిలో పని పూర్తి చేయాలనే తపన. దీని తరువాత పనులన్నీ సునాయాసముగా జరిగిపోతాయి.

1990 వసంత పంచమి నుంచి శాంతికుంజ్‌లో "సఘన్ శక్తి" ఉత్పన్నం చేయటమేగాక సమర్థులైన శక్తి సామర్థ్యము గల అధ్యాపకులను తయారు చేయుట కొరకు ట్రైనింగ్ కార్యక్రమము

ప్రారంభించబడినది. అఖండ జ్యోతి పాఠకులలో 5 లక్షల పరిజులను ట్రైనింగఇ ఇచ్చే కార్యక్రమము మొదట చేపట్టబడింది. దీని కొరకు శాంతికుంజ్‌లో నివాసము, భోజన వసతులు రెండు రెట్లు పెంచబడ్డాయి. కాని ఇంకా చాలా చేయవలసి ఉన్నది. కొంచం ధైర్యం ఉంటే ఇవి పూర్తి అయ్యే అవకాశమున్నది.

తక్కువ సమయములో ఎక్కువ మంది ప్రాణ చేతనత్వముతో అనుప్రాణితం చేయాలంటే శిక్షణఆకాలము సాధ్యమైనంత తగ్గించటమే మార్గం. ఆలోచించి చూస్తే అది 5 రోజులకన్నా తగ్గించటం సాధ్యం కాదు. అందువల్ల ప్రస్తుత శిక్షణ కార్యక్రమాలను 5-5 రోజులుగా చేయటమైనది. 1-5 వరకు; 7-11 వరకు; 13-17 వరకు; 19-23 వరకు; 25-29 వరకు. ఈ విధముగా ప్రతినెలలో 5 ట్రైనింగ్ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. ఈ కాల అవధి చాలా తక్కువ. కాని ప్రాణ ప్రత్యావర్తన విషయము అయినప్పుడు ఇచ్చి పుచ్చుకునే వ్యవస్థనే ముఖ్యమైనదిగా గుర్తించటం అయింది. అప్పుడు చెవిలో గుసగుసలాడటమే చాలా పెద్ద పలితాలను ఇస్తుంది. చెప్పేవాడు, నేర్చుకునేవాడు దమ్మున్న వారైతే రామాయణములో చెప్పిన ఉక్తి చరితార్థమవుతుంది. అదేమిటంటే,

**"గురు గృహ పఢనే గయే రఘురాఈ**
**అల్పకాల విద్యాసబ్ ఆ ఈ"**



## 6. మూర్ఛితులైన వారి పునర్జాగరణ అనివార్యము

విశ్వవ్యాప్తమైన పరివర్తన మరియు సృజన అనే రెండు పనులను సాధించటానికి శతాబ్దాలు లేదా సహస్రాబ్ది సమయములు కావాలి. కాని ఇప్పుడు అంతా సమయము కొరకు వేచి ఉండటానికి అవకాశము లేదు. అగ్ని ప్రమాదము జరిగితే నెమ్మదిగా ఎక్కువ సమయం పట్టే ప్రణాళికలు వెయ్యము. ఆ అనర్థాన్ని తప్పించటం కొరకు మట్టి,నీరు ఏది అందుబాటులో ఉంటే దానితో పనిని పూర్తి చేయాలి. ఉత్సాహవంతులైన విద్యార్థులకు చదువు చెప్పటం కష్టము కాదు. కాని తప్పని సరియైనదనే దురభిప్రాయముతో ఉన్నవారికి నచ్చచెప్పటం అసంభవం కాకపోయినా కష్టసాధ్యమైనది. ఈ రోజులలో ఆలోచనల పరివర్తన ద్వారా యుగపరివర్తన సాధించటానికి ప్రశిక్షకులు కేవలము వార్తాలాపన, సందేహాలు - సమాధానాలు మరియు అవసరమైన సూచనలు ఇవ్వటమేగాక, తన ప్రాణప్రతిభను ఉపయోగించి కూడని అలవలాట్లను, ప్రవర్తనను బలపూర్వకముగా సరిచేయగలగాలి.

ప్రాచీనకాలములో వాతావరణము అనుకూలముగా ఉండేది అప్పుడు ముఖ్యమైన ప్రయోజనములకొరకు అవసరమైన సంస్థలకు భవంతులు కూడా తేలికగా తయారయ్యేవి. ప్రతి పల్లెటూరులోను చిన్న చిన్న దేవాలయాలు ఉండేవి. వాటిని ఊరు పెద్దలు

నిర్వహిస్తూండేవారు. దైనిక కథ, వార్తలు, ఇంకా పండుగలు, సంస్కారాల వంటి విశేష సందర్భాలలో జనసముదాయ మానసిక వికృతులను సరిచేసేవారు, సదాశయమునకు బీజాంకురము చేసేవారు. తద్వారా వారు కాలక్రమములో ఫల పుష్పాలతో అలంకరింపబడ్డ వృక్షాలుగా మారేవారు.

పిల్లల శిక్షణ పాఠశాలలో జరిగేది. గ్రామ పురోహితులు సూత్ర సంచాలన చేసేవారు. యజమానులు వాటి నిర్వహణ కొరకు కావలసిన సామాగ్రి పంపిస్తూండేవారు. ఎవరికైతే అన్న వస్త్రాలే సరిపోయినపుడు ఎంత ఖర్చు అవుతుంది? పిల్లల చదువుకి పిడికెడు బియ్యం ఇవ్వటం ఎవరికి బరవుకాదు. విద్యార్థులకి శిక్షణ, విద్యల రెండు లాభాలు ఏ ఇబ్బంది లేకుండా లభించేవి.

పెద్ద క్లాసులకి గురుకులాలుండేవి. వానిలో విద్యార్థులకు ఉచ్ఛస్థర విద్యే కాకుండా భోజన వస్త్రాల వ్యవస్థ కూడా ఉండేది.

అధ్యాపకులు, ఉపాధ్యాయులు, మనీషులు, వానప్రస్తుల శిక్షణ ఆశ్రమములు, ఆరణ్యకిలలో జరిగేవి. వయో వృద్ధుల, మనుషుల ఆలోచించవలసిన విధానములై బుద్ధ జీవుల ఆశ్రమములలో జరుగుతూ ఉండేవి. పుస్తక రచన, అనువాదము, ప్రతి లిపి లేఖనము కూడా పై సంస్థలలో జరిగేవి. అన్ని శిక్షణా సంస్థలలో ఆధ్యాత్మికమే గాక వ్యావహారిక శాలీనత అభ్యసించే అవకాశం ఉండేది.



విదేశాలలో జ్ఞాన చేతనత్వాల జాగృతం చేయటానికి పరివ్రాజకులకు విశ్వవిద్యాలయాలు ఉండేవి. అక్కడ పరిపక్వత పొంది, ఋషికల్ప పరివ్రాజకులు దేశదేశాంతరాలకు వెళ్ళేవారు. అక్కడ ఎటువంటి సద్జ్ఞానము అవసరమో అటువంటి విద్య అందించేవారు. కుమారజీవుడు వంటి మహామనీషులు తక్షశిల విశ్వవిద్యాలయములో శిక్షణ పొంది చైనా, జపాన్, కొరియా, మంగోలియా, మంచూరియా మొదలైన క్షేత్రాలలో కొత్త జీవనవిధానం అందించారు. నలందా విశ్వవిద్యాలయం యొక్క మహామనీషి కౌండిన్య, టిబెట్, బర్మా, మలేషియా, ఇండొనేషియా, కంపూజియా, జావా, సుమత్ర మొదలగు వాటిని దేవసంస్కృతి కేంద్రాలుగా చేసారు.

ఈనాడు ఆ జరిగిపోయినదంతా పాత భవంతిలోని అవశేషాలుగా అక్కడక్కడ తమ పూర్వ అస్తిత్వాన్ని తెలుపుతున్నాయి. ఇది కాలమహిమే. ప్రజలకు వాటి మీద ఉన్న మక్కువ పోయింది. పురోహితులు లేరు, లోకమానస జీవనము జాగృతం చేసే పురయోధులు లేరు. సాధు బ్రాహ్మణుల సంఖ్య లక్షలలో, కోట్లలో ఉన్నది. కాని వారిలో కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న వారి సంఖ్య వ్రేళ్ళపై లెక్కపెట్టవచ్చు. యుగ ఋషుల ఉత్పాదన, నిర్మాణము ఎక్కడ జరుగుతుంది? అటువంటి స్తానాన్ని వెతకటం కూడా రిసెర్చికి చీక సబ్జెక్ట్ అయింది. అటువంటి విషయములపై అధ్యయనం మీద ఎవరికీ రుచిలేదు. ఇందుకు కారణము ఉద్యోగములలో వ్యవసాయములో ధనము అర్జించాలనే

కోరిక అందరినీ చుట్టముట్టింది. అధ్యాపకులు, విద్యార్థులు ఈ విషయమునే చదువుకుంటారు, నేర్పుతుంటారు.

విద్యావిధానము ఇలా వెనుకకి అడుగులు వేసినప్పుడు, 'కోటి విద్యలు కూటి కొరకే' అనుకనప్పుడీడు సద్జ్ఞాన నిర్మాణము మరియు సంచాలన ఎలా జరుగుతుంది. సత్రాలు కట్టించి పేరు పొందేవారు, ఉచితముగా మందులిచ్చే ఔఅధాలయాలు, నిత్యాదానాలు లేక చలివేంద్రాలు ఏర్పరచేవారు. దాన పుణ్యాల యొక్క పరిధి ఇంత చిన్న క్షేత్రానికి వెళ్ళిపోయింది. దేవతలను ప్రసన్నం చేసుకోవటం, స్వర్గంలో స్థానం సురక్షితం చేసుకొనటం తన సంపదలలో ఆవగింజంత ఖర్చుచేసి పొందగలమని భావించినప్పుడు, తప్ప దిశలో వెళుతున్న జనసముదాయాన్ని ప్రచండ ప్రేరణ ద్వారా ఆకర్షించుకుని వారిని సవ్యమైన మార్గములో నడిపించే ప్రయత్నం ఎవరు చేస్తారు?

పనికి రాని ఆలోచనలతో జనమానసము పూర్తిగా పాడైపోయింది. ఈ గాలి గుమారము పుణ& పరమాత్మ విషయాలు ఆలోచించే కొంత చేయగల వారి కళ్ళలో దుమ్ముపోసింది. జనసముదాయము పోర్తిగా స్వార్థ ప్రయోజనాలకే ప్రయత్నిస్తున్నప్పుడు మనుషులు, సంపన్నులు లోకహితము కొరకు ఎందుకు ఆలోచిస్తారు? జనకళ్యాణానికి సరంజామా ఎందుకు చేరుస్తారు? కాలము యొక్క అనివార్యమైన ఆవశ్యకతను నెరవేర్చగల వెలుగుకిరణము ఎక్కడి నుండి రావటం లేదు. నవ జాగరణ యొక్క స్వరము ఎక్కడి నుండి



వినిపించటం లేదు. ఇటువంటి ఘోర నిరాశకరమైన పరిస్థితులలో అందరితో పాటు కొట్టుకుని పోకుండా ఠాగూరు చెప్పినట్లుగా 'ఏక్లా చలోరే' అంటే 'ఒంటరిగా నడు' అనే మాట మనకు ఆచరణ సూత్రం అవ్వాలి.

ఒంటరిగా నడవటం కష్టముగాని అసంభవం కాదు. బుద్ధుడు, గాంధి, దయానంద్, వివేకానంద, మీర, కబీరు, మొదలగువారు సమూహముల తయారుచేయుటలో. సాధనములు సమకూర్చుకోనుటకు ఎదురుచూస్తూ వేచి ఉండలేదు. వారు కేవలం తమ శరీరము, మనస్సును తీసుకుని, అసంభవము అనిపించే పనులు చేసి చూపించారు. వీరు చాలా సాహస వంతులుగా గోచరిస్తారు. వారు వారి స్వతంత్ర చింతన ఆధారంగా భగవంతుని భారము వేసే అభీష్ఠదిశలో పయనిస్తారు, సఫలత, షసఫలత భగవంతునికే వదిలివేస్తారు. దేవర్షి నారదునికి కూడా ఆయన చేసే విశ్వభ్రమణకు కావలసిన ధైర్యం ఆత్మ-పరమాత్మ నుండే లభించింది.

పురాతన కాలపు సత్యయుగాన్ని తిరిగి తీసుకురావటానికి శాంతికుంజ్ తన సామర్థ్యంతోనే భగీరథ ప్రయత్నం ఆరంభించింది. దివ్యదర్శులు సత్యములో వయ్యి ఏనుగులకంటే ఎక్కువ బలం ఉందని చూస్తూంటారు. సంకల్ప శక్తి ద్వారా బ్రహ్మ పూర్తి సృష్టిని రచించాడు. ఋషి పరంపర తన పునరుద్ధాన ఆశ వదులుకునేటంత మూర్ఛలో లేదు. లక్ష్మణుడి మూర్ఛ వదిలింది. మానవ గరిమను పునర్జీవనం చేయు సంకల్పం కలిగింది. ఇది రాబోయే రోజులలో జరిగి తీరుతుంది.

## 7. లోక మానసము - పరిష్కారినికి ప్రశిక్షణ

శాంతి కుంజ్ ఒక చిన్న స్థలములో నిర్మించబడి ఉన్నది. కొద్ది మంది మనుష్యుల ద్వారా నడపబడే సాధారణ ఆశ్రమము. దీని ఖర్చు, వ్యవస్థ, ప్రేమగల పరిజనుల ద్వారా నిత్యము 10 పైసల అంశదానములతో జరుగుతుంది. ప్రతి నిత్యము ఒక గంట సమయము ఈయగలిగిన పరిజనులే ఇంత పెద్ద బడిని తమ శ్రద్ధ, శక్తిసామర్ధ్యాలతో లాగగలుగుతున్నారు. గవర్నమెంట్ మరియు ధనవంతుల సహాయము కొరకు ఎప్పుడూ ఎదురు చూడలేదు.

సద్ జ్ఞాన ప్రకాశ దేవత 'సవిత' యొక్క రధానికి ఋషి, మనీషి, తపస్వి, సాధువుల, బ్రాహ్మణుల, వానప్రస్థులు, పరివ్రాజకుల రూపములలో ఉన్న అశ్వములు కలిసి మెలిసి పరిగెత్తుతూంటారు. ఆ ఊర్జను, ఆ కాంతి మండలాన్ని విశ్వం యొక్క నలుమూలలో నింపుతూంటారు. ఆ సాంస్కృతిక రధము యొక్క నిర్మాణములో సామర్థ్యవంతులు తమ శ్రద్ధాంజలిని వినియోగించేవారు. పృథ్వి పై స్వర్గావతరణ ఈ ఆధారముపైనే జరుగుతుంది. కాని ఇప్పుడు అంతా తల్లక్రిందులైంది. సంతులని చెప్పుకునే వారు ప్రజల కోరికలు తీర్చేందుకు దేవతల ఏజంటుగా అయ్యారు. ధనము ఖర్చుపెట్టగలిగిన వాడీ తమ ఆత్మవంచనకు తప్ప దేనికీ ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టరు. ఇలాంటి దిశలో వికృతులే పెరుగుతున్నాయి. ఈ వికృతము మాత్రమే



విపత్తులు తీసుకురావటమే గాక, వీటి నివారణకు దొరికే ఉపాయాలు కూడా తప్పుద్రోవ పట్టిస్తూంటాయి. ఈ ప్రకారము సమస్య రెండు రెట్లు జటిలపవుతుంది.

అయినా ఏదో ఒకటి చెయ్యాలి. స్వల్ప సామర్థ్యంతో వీలయినది చేయటం మంచిదే. అదే జరుగుతుంది. దుష్కర్మలు అనుకరణ చేసే వారి లాగే, సత్కర్మలను అనుసరించే వారు కూడా దొరుకుతారు. దీపావళి రాత్రి దీపమాలికలతో మెరుస్తుంది. దీపావళి పండుగ చేసుకుని సరుర్థాలు లెక్కచేయకపోయినా, సామాన్యులు, చిన్న చిన్న సముదాయాలు చేసే పనులకు కనీసం పొగడ్తలు లభిస్తాయి.

అఖండ జ్యోతి మరియు తన సహ పత్రికల ద్వారా 5 లక్షల మందిని, వారి ద్వారా ఇంకొక 25 లక్షలమంది గల సముదాయమును శాంతికుంజ్ దాపుల్లో ఏకత్రితమైంది. సుమారు 50 సంవత్సరాలుగా యుగ సమస్యలు, వాటి సమాధానాలు మరియు ఇప్పటి తరాలవారు యుగధర్మకర్తవ్యాల గురించి ఎల్లప్పుడూ చదువుతూ ఆలోచిస్తూ, తెలుసుకుంటూ ఉన్నది. సమయము యొక్క పిలుపును విని ఆ ప్రకారము సాధ్యమైనంత వరకు షడుగులు వేయటం ప్రార,భించారు. ఇవే నా జీవన సర్వస్వం కూడబెట్టిన ఆస్తి. ఆ ఆలోచనా పరివారం. దీనిని వంశపారంపరకంటే ప్రాముఖ్యమైనదిగా భావించవచ్చు. దీనినే శ్రద్ధ–ఆసక్తితో యుగదేవత చరణాలకు అర్పించ నిశ్చయించాను. దశరధుడు విశ్వామిత్రునికి తన కుమారుడిని

అప్పుచెప్పాడు. గురు గోవింద్ సింగ్ ఐదుగురు కుమారులు కూడా అటువంటి సదుపయోగములకు ఉపయోగపడ్డారు. నలందా విశ్వవిద్యాలయం, తక్షశిలా విశ్వవిద్యాలయం, పేరు - మహావిద్యాలయము, నేషనల్ కాలేజి, కలకత్తా వంటి ఆశ్రమాలు తన విద్యార్థులను ఇటువంటి దశలలోనే ముందుకు పంపించే పనులలో కృతకృత్యులయ్యారు. ఇటువంటి అనుసరణీయమైన ఆదర్శము స్థాపించాలనే అభిలాష శాంతికుంజ్ అంతరాళాలలో కూడా కలిగింది.

1990 వసంత పంచమి నుండి శాంతికుంజ్‌లో ఎన్నో ప్రశిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయినాయి. అందులో మొదటిది లోక మానస పరిష్కారము, దాని ఆందోళన ఫలితాలు. రెండవది మహిళా జాగరణ. దీని ద్వారా సగం జనాభాకి తన విలువ తెలియచేసి, శిక్షితులను చేసి, సంస్కారవంతులుగా చేసి వారి కాళ్ళ పైన వాళ్ళు నిలబడేటట్టు చేయటమే ఉద్దేశ్యము. మోడవది మానవ అంతరాళాలలో ఇమిడి ఉన్న ప్రాణ చేతనను ఉద్దీపన చేయటానికి సాధనాత్మక రిసెర్చి నిర్ధారించటం, పరీక్షించటం. ఈ పని బ్రహ్మవర్చస్ చేస్తుంది. మహిళా ప్రశిక్షణను శక్తి చేతన అనబడింది. భావ సంవేదనలు పెంపొందించే శిక్షణను కల్పప్రకిత అనే పేరు ఇవ్వడమైనది. ఈ మూడు పనులు ఒకే తంత్ర అంతర్గతములుగా పనిచేస్తాయి. వీటి సూత్ర సంచాలన చేసే ఊర్జా ఒకే బిందువు నుండి బహిర్గతమవుతుంది.

ఈ ప్రక్రియ ప్రారఐభించినపుడు ప్రధమ చరణములో 5



లక్షల పరిజనులలో ప్రతి సంవత్సరం ఒక లక్ష మందికి శిక్షణ ఇవ్వవచ్చును. ఈ పని వేగవంతమైతే 2000 సంవత్సరం నాటికి 25 లక్షల మందిని ప్రశిక్షితులను చేయటమేగాక, వారు ఏదో ఒక విధముగా నిత్యము క్రమము తప్పకు,డా ఏదో ఒక పని చేస్తూంటానికి దీక్ష ఇప్పించవచ్చు.

ఒకటి నుండి 5 అనే ప్రక్రియ ఈ సమయములోనే జరుగుతున్నది. దీని మీద పెద్ద ఆశ పెట్టుకున్నాము. ఈ రోజులలో 5 లక్షల మంది ప్రభావము వల్ల 25 లక్షల మ,ది పుష్పించి, పల్లవితులు అయితే రాబోయే 5 రెట్లు పెరిగి ఒక కోటి 25 లక్షల మంది అవగలరు. ఇవే క్రమము ముందుకు సాగితే కోటి పాతిక లక్షల నుంతి 6 కోట్ల 25 లక్షల మంది అవటం కూడా అస,భవం కాదు. ఈ శిల్పుల సంఖ్య లోక మనస్సును పరిష్కృతము చేసి జరుగుతున్న అవాంఛనీయతను తీసివేయటానికి చాలా వరకు సఫలీకృతము అవగలదు. సృష్టి యొక్క ప్రణాళిక ముందుకు నడుస్తున్నప్పుడు మనుష్యుల మనస్సులలో సముద్ర మంథనము వంటి ప్రక్రియ జరిగి అందులో నుండి ఒక దానిని మించిన ఒక ప్రాణవ,తమైన రత్నాలు బయటకు వచ్చి విశ్వవసుధను స్వర్గతుల్యముగా చేసే రోజు దూరములేదు.

ఈ రోజులలో ఆదర్శం గల నిస్వార్థులు ఎంత వెతికినా దొరకటం లేదు. రంగు బట్టలు వేసుకునేవారు, మాలలు త్రిప్పేవారు,

ఉచితముగా సాధనా సౌకర్యాలు చేకూర్చుకునేవారల లోటులేదు. కాని వివేకానంద, దయానంద, కేశవానందులు ఎక్కడినుండి వస్తారు? ఇప్పుడు మంచి గృహస్తుల ద్వారా ఈ ఆపదల కాలము యొక్క అవసరాలను పొందాలనే ఆలోచన వచ్చింది. దీనికే వేరే మార్గము కూడా లేదు.

ఇప్పుడు శాంతికుంజ్ ప్రతి సంవత్సరము ఒక లక్షమందికి శిక్షణ ఇవ్వటానికి నిశ్చయించుకున్నది. ఈ సంఖ్యలో ఇంటి నాలుగు గోడల నుండి బయటకు వచ్చి మహిళా జాగృతికి సమయము ఇవ్వగలిగే స్త్రీలను కూడా కలపడమయినది. సాధనా సౌకర్యాలు పెరుగుతే రాబోయే సంవత్సరాలలో 25 లక్షల మందిని మన సభ్యులతోనే శిక్షణ ఇవ్వవచ్చు. ఈశ్వరుని కోరిక విస్తరణ అయితే మన మిషన్ కూడా మత్స్యావతారం వలె విస్తృతమవుతుంది, పూర్తి ప్రపంచాన్ని తమ కొంగులో చేర్చుకుంటుంది.

పైన చెప్పిన ప్రశిక్షణ 1990 వసంత పర్వము (31.1.90)నుండి విధివశాత్తు ప్రారంభించబడింది. ఇందులో అఖండ జ్యోతి పరిజనులు మాత్రమే 5-5 రోజులకు ప్రవేశం పొందగలరు. అందరూ ముందరే సమయ నిర్ధారణ చేసుకుని అనుమతి పత్రం పొందిన తరువాత రావాలి. కేవలం విహారం కొరకు వచ్చేవారిని రావద్దని కచ్చితముగా చెప్పబడింది. చదువులేనేవార వయోవృద్ధులు, రోగులు, పిల్లలు ఈ కార్యక్రమములలో పొందజాలరు.



# 8. 5 రోజుల సాధన యొక్క స్థూల మరియు సూక్ష్మ స్వరూపము

మానవ చేతనత్వము మూడు శరీరములు ధరించి ఉన్నది. అవి స్థూల శరీరము, సూక్ష్మ శరీరము, కారణ శరీరము. అని పిలువబడతాయి. వీటి ద్వారానే విషయములు తెలుసుకోవటం నుంచి కావలసినవి పొందే, ఆర్జించే అన్ని పనులు చేయగలుగుతారు. వీటిని అనుసరించే మనుష్యులు తేలికగా ఉండటం బరువుగా ఉండటం లేదా శక్తిమంతులు అవటం జరుగుతుంది.

మనము మాట్లాడే మాటను చూద్దాం. అది నాలుగ నుండి వస్తుంది. అది చెవులను తాకుతుంది. అక్కడి నుండి మస్తిష్కంలోకి వెల్తుంది. విషయం తెలుస్తుంది. ఆలోచనల ఉపయోగిచుకొనుటలో, అధ్యయనములో, కథ-శ్రవణములోనూ ఇదే ఉపయోగపడుతుంది. ఒకడు చెప్తాడు, రెండవ వాడు వింటాడు. తెలుసుకోదగ్గది తెలుసుకుంటాడు. ఇది వరికే తెలిసి ఉన్నది ఉపేక్షిస్తాడు. ఉపదేశము కూడా ఈ ప్రక్రియే జరుగుతుంది. వక్త చెప్తూ పోతూంటే శ్రోతలు వింటూంటారు. కొత్తది తెలుసుకుంటాడు. మిగిలనవి నిరర్ధకమని వదిలివేస్తాడు. ధార్మిక ప్రయోజనాలలో కూడా ఇదే జరుగుతుంది. కథాశ్రవణముల ప్రయత్నం జరుగుతుంది. వీటిలో శ్రోతల మనస్సులలోకి వెళ్ళి మార్పుతెచ్చే ప్రయత్నం ఉండదు.

శాంతికుంజ్‌లో 5 రోజుల శిక్షణగా కార్యక్రమములో ఇంతకంటే గంభీరమైన, ప్రాణవ,తమైన అనుభవము కలుగుతుంది. అందువల్ల ఈ కథనాలు బరువుగా, ప్రభావితం చేసేవిగా ఉంటాయి. చెప్పేమాటలు ఒక ఋషికల్ప మనీషుల మాటలే అవుతాయి. వాటిని సందేశవాహకులవలె

ఇతరుల చేత కూడా చెప్పించవచ్చు. ఈ మాటల వెనుక ప్రాణచేతనతో నిర్మించబడ్డ ఒక ఊర్జాకూడా ఉంటుంది. అందువల్ల అది వినేవారి అంతరాళలలోనికి చేరుతుంది, కుదముతుంది, వత్తిడి తెస్తుంది. దీని ద్వారా ఆ విషయాలను హృదయంగమము చేసుకుని జీవితములో పాటించటానికి ప్రోత్సహిస్తుంది. అందువల్ల ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమములలో చెప్పే విషయములు తన సామర్ధ్యమును, ప్రతిభను పెంచుతాయి. అంతే గాక అది వ్యక్తిని ఆదర్శముల వైపు వెళ్ళేందుకు ఉత్సాహమును పెంపొందిస్తుంది. జిహ్వా నుండి వచ్చే వైఖరి వాణి మాత్రమే పనిచేయదు, దీనితో పాటు సూక్ష్మపరికరము, కారణ క్షేత్రము యొక్క పరావాణి ప్రభావము కలిపి ఉంటుంది. ఇది ఇంజక్షన్ లాగా రక్తప్రవాహములో కలిసిపోతుంది.

సాధనా సే సిద్ధి యొక్క సిద్ధాంతము సర్వవిదితమే. సిద్ధ పురుషులలో, మహాపురుషులలో మనము చూసే అసాధారణ శక్తికి మూలభూత కారణము వారి తపశ్చర్యే. ఆదర్శాలు పాటించటములో సంయమనము తప్పని సరి. దీనివలన పెద్దరికం తగ్గవచ్చు. ఈ తగ్గింపే సంయమ సాధన. దీనితో పాటు ఇంకోక పక్షము కూడా ఉన్నది. సత్ప్రవృత్తి సంవర్ధనకు మనము శ్రేష్టతను పెంచుకుని, దానిని సర్వత్ర వ్యాపింపచేసే ప్రయత్నము చేయాలి, దీని కొరకు కష్టపడాలి. ఈ ప్రయత్నం నష్టానికి దారి తీయవచ్చు. అటువంటి నష్టాలను ప్రసన్నంగ, సంతోషముగా సహించగలిగే మనస్సు కావాలి. ఈ రెండు ప్రయోజనాలను ఉత్సాహపూర్వకముగా స్వీకరించేవాడు తపస్వి అవుతాడు. శరీరమును, మనస్సును కష్టానికి అలవాటు చేయటానిని తితీక్ష అంటారు. తితీక్ష అభ్యసిస్తే తపశ్చర్య సరళమవుతుంది. అది వికశించినప్పుడు సిద్ధుల భాండాగారం లభిస్తుంది.



## 9. తపస్సు యొక్క స్వరూపము ఏమిటి?

తాప ఊర్జా ద్వారా భట్టిజ ధాతువులను కరిగించి మనకు కావలసిన పరికరాలు తయారు చేస్తారు. మట్టితో చేసిన కుండలను బట్టిలో ఎర్రగా కాలిస్తే గట్టిపడతాయి. నీటిని వేడి చేస్తే ఆవిరయి, ఆ నీటి ఆవిరితో రైలు ఇంజన్ నడుస్తుంది. ప్రపంచములోని చాలా ముఖ్యమైన పనులకు ఊర్జ (వేడి) అనివార్యము, ఆవస్యకము. ఐదు రోజుల సాధనలో వ్యక్తి యొక్క సహనశక్తిని వివిధ సాదనలు ఇవ్వబడతాయి. పూజ ఉపాసనల పద్ధతులలో తపశ్చర్య ఏదో ఒక రూపములో జోడింపబడి ఉంటుంది. ఇది లేకుండా కేవలం కర్మకాండల వల్ల ఎవరూ సిద్ధి పొందలేదు, పొందరు.

ఆత్మిక ప్రగతికి ఇంకొక ఇబ్బంది ఉన్నది. అది పూర్వ సంచిత దుష్కర్మల ప్రభావము. ఆ లోటును ప్రాయశ్చిత్తం లేకుండా ఏ విధముగా తీలేము. మాసిపోయిన మురికి బట్టలకు రంగు వేయాలంటే వాటిని ముందర బాగా ఉతకాలి. ధాతువులను శుద్ధి చేయాలంటే వాటిని వేడి చేయాలి. కలగపెట్టాలి. అప్పుడే ఆ ధాతువుని ఉపయోగించుకోగలుగుతాము. దుష్కర్మల ప్రభావము పోవాలంటే ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. అంటే ఎంత లోతుగా గొయ్యితీస్తే, దానిలో అంత మట్టిపోసి సమతలము చేయాలి. దీని కొరకు 5 రోజుల సాధనలో ప్రతీకాత్మక ప్రాయశ్చిత్తముల చిహ్నాపూజ ఉంటుంది. పాపాల యొక్క గోతులు నింపగలిగే చిన్న చిన్న సత్కర్మలను ప్రారంభించి తమలో ఉన్న దుష్ప్రవృత్తులను కొత్త సత్ప్రవృత్తులతో అణిచి వేయగలగాలి.

విత్తనము తన శక్తి సామర్థ్యాలతో మాత్రమే వృక్షము కాజాలదు. దానిరీక ఎరువు, నీరు, సంరక్షణ వంటి బాహ్య సహాయ, సహకారాలు అవసరము. శాంతికుంజ్ వాతావరణములో ఇటువంటి తత్వములు మెండుగా ఉన్నాయి. వీటి సాన్నిధ్యములో సాధకులకు గందము చెట్టు సమీపములో పెరిగే మొక్కలకు అదనపు లాభము కలిగినట్లుగా ప్రయోజనం కలుగుతుంది. స్వాతి వర్షము ఎప్పుడు ఎక్కడ జరిగినా ముత్యపు చిప్పలలో ముత్యము, అరటిలో కర్పూరము, వెదురులో వంశలోచనము వంటి బహుమూల్య పదార్థములు లభిస్తాయి. శాంతికుంజ్‌లో ఇటువంటి తత్వాలు అదృశ్యరూపములో కురుస్తూ ఉంటాయి. వాటిని సమయానుసారం మంచు బిందువుల వలె ఘనీభూతమవుతాయి.

పరశువేది, అమృతము, కల్పవృక్షముల సంపర్కము, సాన్నిధ్యము ఆనందాన్ని కలిగిస్తాయి. జల, వాయు, ఔషధముల కంటే ఎక్కువ లాభదాయకమైన ప్రదేశాలలో శానిటోరియములు నిర్మిస్తారు. ఈ శానిటోరియములు రోగములను, దుర్బలతను పారద్రోలే అమృతోపమ స్థలములుగా గోచరిస్తాయి. శాంతికుంజ్ క్షేత్రమును సుసంస్కార భూమిగా చూడవచ్చును. ఇక్కడ గంగాతటమున, హిమాలయముల నీడలో, సప్తఋషుల విశిష్ఠ సంస్కారములు ఈనాడు కూడా తమ పురాతన ప్రభావమును చూపిసుతన్నాయి.

సాధకులకు ఇచ్చే ఆహారము ఉచ్ఛస్థరమైన సాత్వికత కలిగినదై ప్రాణ చేతనత్వము యొక్క ఆధ్యాత్మికతతో అనుప్రాణితమై ఉంటుంది. అది బజారులో లభించే ఫలహారముల కంటే ఎంతో



ఉచ్ఛస్తరీయమైనదిగా అర్థం అవుతుంది.

శాంతికుంజ్ సూత్ర సంచాలనలో ఏ ఋషియుగ్మము యొక్క ప్రధాన భూమిక ఉన్నదో, వారు శరీరము లేకపోయినా కూడా ఈ పుణ్యభూమిలో తమ అస్తిత్వాన్ని ఉంచుతామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారు. రాబోయే రోజులలో వారి సాధన ఇంకా తీవ్రతరమవుతుంది. ఈ సాధనా ఉపార్జనా లాభం రాబోయే రోజులలో నవసృజన కొరకు సమయదానము, అంశదానము ఉపయోగించుటలో పీనాసితనము చూపని వారికి లభిస్తుంది.

మహాపూర్ణాహుతి పుస్తకమాల – 16

# సంజీవనీ విద్య యొక్క విస్తారమైన రూపము

ప్రథమ ముద్రణ : 2000 ప్రతులు
2008 – ఉగాది

మూల్యము :

అక్షర కూర్పు : కుమారి బచ్చు రమ్య, హైదరాబాద్,
డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్, హైదరాబాద్.

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి**, మథుర

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్–500018.
ఫోన్స్ : 040–23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1.ఇరవైఒకటవ శతాబ్ది – ఉజ్జ్వలభవిష్యత్ – 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2.ఇరవైఒకటవ శతాబ్ది – ఉజ్జ్వలభవిష్యత్ – 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3.యుగేచ్ఛ – ప్రతిభా పరిష్కారము – 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్–భాగ్1)
4.యుగేచ్ఛ – ప్రతిభా పరిష్కారము – 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్–భాగ్2)
5.సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6.పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7.జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ – స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్థసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన – ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా – ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)